www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN TV
TELANGANA
నగర నిజం

సంపుటి : 13 | సంచిక : 360 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 19,గురువారం,మార్చి 2026 | పేజీలు : 4+ | ₹3
Volume : 13 | Issue : 360 | Rangareddy | Editor : Yela Purushotham | 19,Thursday,March,2026 | Pages : 4+ | Price : 3/-
Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad



# కేజీబీవీలో పనిచేసే సిబ్బంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి

**రాష్ట్ర ప్రాంతీయ విద్యా సంచాలకులు ఆర్జెడి యం సోమిరెడ్డి**

**గీత దాటితే కఠిన చర్యలు**





నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 18 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు) విద్యార్థుల సమగ్ర విద్యా అభివృద్ధి కేంద్రాలుగా ఉన్నాయని ఈ సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రతి ఒక్కరు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించడంలో మరింత బాధ్యతతో వ్యవహరించి, విద్యార్థుల విద్యా అభ్యున్నతికి కృషి చేయాలని రాష్ట్ర ప్రాంతీయ విద్యా సంచాలకులు హైదరాబాద్ (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆర్జెడి సోమిరెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా విద్యాలయంలోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, బోధన విధానం, ఉపాధ్యాయుల పనితీరు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యాస స్థాయి, అవగాహన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను వసతి పరిస్థితులను కూడా పరిశీలించి, ఆహారం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సంబంధిత ఎస్ ఓ, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్యా అభివృద్ధి పట్ల ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆర్జెడి సోమిరెడ్డి మాట్లాడుతూ...కేజీబీవీలో పని చేసే ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల నిబద్ధతతో వ్యవహరించి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని ఆయన సూచించారు. విద్యాసంస్థలకు చెడ్డపేరు రాకుండా అందరూ సమన్వయంతో పని చేయాలని, వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి సంస్థ ప్రతిష్టను కాపాడాలని అన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిస్తూనే, కేజీబీవీలను రాష్ట్రంలో ఉత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ ల ద్వారా బాలికల సమగ్ర అభివృద్ధికి సమృద్ధిగా నిధులు వెచ్చిస్తుందన ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలని ఆయన సూచించారు. కేజీబీవీలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల పై ఆర్జెడి సోమిరెడ్డి సమగ్ర విచారణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిసిడిఓ శోభారాణి, కేజీబీవీ ఎస్ ఓ సుజాత, తదితరులు ఉన్నారు

# హైదరాబాద్ నగరం లో ట్రాఫిక్ చలాన్ వివాదం పౌరుల హక్కులపై పోలిసుల ఉక్కుపాదం




హైదరాబాద్ , మార్చి 18 (నగరనిజం న్యూస్ ); : నగర ట్రాఫిక్ అమలు విధానాలపై మరోసారి వివాదం చెలరేగింది. వెస్ట్ మార్రెడ్‌పల్లి ప్రాంతంలో ఒక పౌరుడికి విధించిన ట్రాఫిక్ చలాన్ నేపథ్యంలో, పోలీసుల ప్రవర్తన మరియు అమలు పారదర్శకతపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సమాచారం ప్రకారం, మార్చి 17 సాయంత్రం సుమారు 8 గంటల సమయంలో, ఆ పౌరుడు తన సహచరునితో కలిసి ఒక ఆహార కేంద్రం సమీపానికి వెళ్లాడు. అక్కడ ఇప్పటికే అనేక వాహనాలు ఒక లేన్‌లో నిలిపివుండటంతో, తాను కూడా అదే విధంగా వాహనాన్ని పార్క్ చేశానని తెలిపాడు. ఆ ప్రాంతం గురించి అవగాహన లేకపోవడం, అలాగే ఎటువంటి "నో పార్కింగ్" బోర్డులు లేకపోవడం కారణంగా ఇది సాధారణ పార్కింగ్ ప్రదేశమని భావించాడని పేర్కొన్నాడు. అదనంగా, ఆ ప్రదేశంలో ఫుట్‌పాత్ పూర్తిగా ఒక పాన్/సిగరెట్ దుకాణం ఆక్రమణలో ఉండటంతో, అది వాస్తవంగా నడిచే మార్గమా లేదా పార్కింగ్ స్థలమా అన్న సందేహం కలిగిందని ఆయన చెప్పారు. తరువాత తిరిగి వచ్చేసరికి, ట్రాఫిక్ పోలీసులు వాహనాన్ని అక్కడి నుంచి కదిలించినట్లు గమనించగా, పూర్తి స్థాయిలో టోయింగ్ చేయకుండానే చలాన్ విధించారని ఆరోపించారు. ముఖ్యంగా, వాహనం టోయింగ్ వాహనంలో ఎక్కించకపోయినా, కేవలం రోడ్డుపైకి జరిపినప్పటికీ "టోయింగ్ ఛార్జీలు" చలాన్‌లో చేర్చడం వివాదాస్పదంగా మారింది. పౌరుడు కారణం అడిగినప్పుడు, "ఇది నో పార్కింగ్ ప్రాంతం" అని చెప్పినప్పటికీ, సరైన సూచనలు లేకుండా ప్రజలు ఎలా గుర్తిస్తారు అనే ప్రశ్నకు సరైన సమాధానం ఇవ్వకుండా, విధిలో ఉన్న పోలీస్ సిబ్బంది అహంకారంగా స్పందించినట్లు ఆరోపించారు. అంతేకాకుండా, "ఇక్కడినుంచి వెళ్లకపోతే బీమా సంబంధిత మరిన్ని చలాన్లు వేస్తాను" అని బెదిరించినట్లు తెలిపారు. ఈ ఘటన పట్ల ఆ పౌరుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ వ్యవస్థ పౌరుల మాట వినకుండా, చలాన్లు విధించడం ద్వారా అధికార దుర్వినియోగం జరుగుతోందని విమర్శించారు. ఒకవేళ సమస్యను అధికారుల ముందుంచినందుకు పౌరుడిని లక్ష్యంగా చేసుకుంటే, అది న్యాయవ్యవస్థ మరియు పౌర హక్కుల పరిరక్షణలో వైఫల్యంగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పౌరుడు చలాన్ మొత్తాన్ని చెల్లించి విషయాన్ని ముగించవచ్చని ఉన్నప్పటికీ, బాధ్యత గల పౌరుడిగా ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం తన హక్కు మరియు కర్తవ్యం అని చెప్పారు. పోలీస్ సిబ్బంది ప్రజలతో మర్యాదగా, స్పష్టంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈ ఘటనపై ట్రాఫిక్ శాఖ నుంచి ఎటువంటి అధికారిక స్పందన రాలేదు. చలాన్ రద్దు అవుతుందా లేదా అన్నది స్పష్టత లేని పరిస్థితి నెలకొంది. ఈ సంఘటన నగరంలో ట్రాఫిక్ అమలు విధానాలు, స్పష్టమైన సూచనల అవసరం, మరియు పౌరులతో అధికారుల వ్యవహార శైలిపై విస్తృత చర్చకు దారితీస్తోంది.

# ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు ప్రజలకు రాంచందర్ రావు శుభాకాంక్షలు



హైదరాబాద్ మార్చ్ 18 (నగరనిజం న్యూస్ );ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు ప్రజలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభసందర్భంగా విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ ఆశలు, ఆకాంక్షలకు శ్రీకారం చుడుతుందని, ఈ పండుగ ప్రతి ఇంటికి సంతోషం మరియు శాంతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. రైతులకు ప్రధానమైన పండుగ. ఈ పండుగ రైతుల జీవితాలలో ఆనందాలు నింపాలని సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానన్నారు..2026 సంవత్సరం ప్రతి బీజేపీ కార్యకర్తకు ప్రత్యేకమైనదని, ఎందుకంటే ఇది భారతీయ జనసంఘ్ స్థాపన జరిగి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఒక గర్వకారణమని ఆయన తెలిపారు. ఈ మైలురాయి పార్టీ కార్యకర్తలందరికీ ప్రేరణనిచ్చే సందర్భమని, జాతీయత, సేవాభావం, ప్రజల పట్ల అంకితభావంతో కూడిన సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. ఈ ఉగాది ప్రతి కార్యకర్తను సమాజ సేవలో, దేశ సేవలో మరింత క్రమశిక్షణతో ముందుకు సాగేందుకు ప్రేరేపించాలని ఎన్. రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# అరుణ్ కుమార్ త్యాగీకి ఘన సన్మానం






నగర నిజం న్యూస్ , జవహర్ నగర్, 18 మార్చి: హైదరాబాద్ మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలు 2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి మెయిన్ హాల్‌లో నిర్వహించబడింది. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన ప్రముఖులకు ఈ సందర్భంగా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జవహర్‌నగర్, కాప్రా మండలం కు చెందిన సామాజిక సేవకుడు అరుణ్ కుమార్ త్యాగీని ప్రత్యేకంగా సన్మానించారు. సమాజ సేవలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ఈటీవీ ప్రతినిధులు ఆయనకు పురస్కారం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలువురు ప్రముఖులు హాజరై విజేతలను అభినందించారు. కళా, సాంస్కృతిక రంగాలకు విశేషంగా సేవలందిస్తున్న మయూరి ఆర్ట్స్ సంస్థ నిర్వహించిన ఈ వేడుక ప్రేక్షకులను ఆకట్టుకుంది. అరుణ్ కుమార్ త్యాగీ గత కొంతకాలంగా సమాజ సేవ, యువతకు మార్గదర్శకత్వం, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొంటూ విశేష గుర్తింపు పొందుతున్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డు అందించడం గర్వకారణమని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ త్యాగీ మాట్లాడుతూ ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను పెంచింది, సమాజానికి ఇంకా మంచి సేవ చేయడానికి కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిభను ప్రోత్సహిస్తూ సమాజానికి సేవ చేసే వ్యక్తులను గౌరవించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# పిఎస్ఎం కంపెనీలో ఉచిత మెడికల్ క్యాంప్



హైదరాబాద్ మార్చ్ 18 (నగరనిజం న్యూస్ );: డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ రోజు పిఎస్ఎం కంపెనీ ప్రాంగణంలో ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. జి. మాధవి ఆద్వర్యం లో నిర్వహించబడిన ఈ క్యాంప్‌లో కంపెనీ ఉద్యోగులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు దంత (డెంటల్) పరీక్షలు మరియు కంటి పరీక్షలు కూడా నిర్వహించారు. అలాగే అవసరమైన వైద్య సలహాలు మరియు ఉచిత మందులు అందజేశారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన వైద్య బృందం, వాలంటీర్లు మరియు పిఎస్ఎం కంపెనీ యాజమాన్యానికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన మండల విద్యాధికారి



కొల్లాపూర్ మార్చి18 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పానగల్ మండలంలోని అన్నారం తండా ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి ఆనంద్ సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థులహాజరు శాతంను పరిశీలించారు. అనంతరం మూడవ, నాలుగవ మరియు ఐదవ తరగతి విద్యార్థుల తెలుగు, ఇంగ్లిష్,గణిత సబ్జెక్ట్ లలో సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిచ్చ నాయక్, ఉపాధ్యాయురాలు చెన్నమ్మ పాల్గొన్నారు.

# తమిళనాడు ఎన్నికల బిజెపి ఎస్సీ మోర్చా కో-ఇంచార్జ్ గా 'ఎస్. కుమార్' నియామకం



హైదరాబాద్ మార్చ్ 18 (నగరనిజం న్యూస్ );భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శిగా కొనసాగుతున్న 'శ్రీ ఎస్. కుమార్' గారికి పార్టీ కీలక బాధ్యతలను అప్పగించింది. తమిళనాడులో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని, ఆ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఎన్నికల సహ-ప్రభారీ (కో-ఇంచార్జ్) గా ఆయనను నియమిస్తూ బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య ఉత్తర్వులు జారీ చేశారు. తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, కేరళం రాష్ట్రాలకు కూడా ఎస్సీ మోర్చా తరపున ప్రభారీలను, సహ-ప్రభారీలను నియమించారు. ఇందులో భాగంగా తమిళనాడు రాష్ట్రానికి ప్రభారీగా శ్రీ శంభునాథ్ తుండియా గారిని, సహ-ప్రభారీలుగా ఎస్. కుమార్ ని మరియు ఎస్. మునిస్వామి (మాజీ ఎంపీ) గారిని నియమించారు. ఎస్. కుమార్ గత కొంతకాలంగా ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన పనితీరును గుర్తించిన పార్టీ నాయకత్వం, తమిళనాడు ఎన్నికల్లో ఓటర్లను సమన్వయం చేసుకుంటూ, పార్టీ విజయానికి వ్యూహరచన చేసేందుకు ఈ కీలక బాధ్యతను కట్టబెట్టింది. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ నాయకత్వానికి ఎస్. కుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గాయపడ్డ జర్నలిస్టుకు ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం, మార్చి 18 ( నగరనిజం ) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టు నాగేష్ కు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు జెర్కోని రాజు బాసటగా నిలిచారు. ఇబ్రహీంపట్నం బిగ్ టీవీ జర్నలిస్టు నాగేష్ ఇటీవల గాయపడి ఇబ్రహీంపట్నం లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు బుధవారం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు జెర్కోని రాజు అతన్ని పరామర్శించి తమ వంతుగా రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాగేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడటం చాలా బాధాకరమన్నారు. నాగేష్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సూరమోని సత్యనారాయణ, వరుకుప్పల అశోక్, చెరుకూరి రాజు, వీర ప్రవీణ్, చింతకింది వీరేశ్, శ్రీరామ్, సొప్పరి కరుణాకర్, నేనవాత్ జలంధర్, ప్రవీణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.ం

నగరనిజం

19 గురువారం,మార్చి,2026

# సమాజపరివర్తన ప్రధానంగా ధ్యేయంగా ముందుకు వెళుతున్న ఆర్ఎస్ఎస్

**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తెలంగాణ ప్రాంత కార్యదర్శి కాచం రమేశ్**




హైదరాబాద్ మార్చ్ 18 (నగరనిజం న్యూస్ );హిందూ సంఘటనం దిశగా వ్యక్తి నిర్మాణం ఆధారంగా స్వయంసేవకులను తీర్చిదిద్దుతూ సమాజపరివర్తన ప్రధానంగా సంఘ కార్యం నడుస్తోందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తెలంగాణ ప్రాంత కార్యదర్శి శ్రీ కాచం రమేశ్ అన్నారు. బుదవారం బర్కత్ పుర కేశవనిలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ హర్యానాలోని సమాల్ఖాలో మార్చి 13 నుంచి 15 తేదీల మధ్య జరిగిన ఆర్ఎస్ఎస్ అఖిల భారత ప్రతినిధి సభల నేపథ్యంలో సంఘ్ శతాబ్ది సంవత్సరం సందర్భంగా తెలంగాణలోను, దేశవ్యాప్తంగాను చేపట్టనున్న ప్రత్యేక కార్యక్రమాల గురించి మీడియాకు వివరించారు. ఆర్ఎస్ఎస్‌ని స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన తరుణంలో సంఘ భావజాలం, సంఘ్ సిద్ధాంతాలను సమాజంలోకి మరింత వేగంగా తీసుకువెళ్లేందుకు, మరెన్నో ప్రత్యేక కార్యక్రమాలను రూపకల్పన చేస్తున్న వేళ అఖిల భారత ప్రతినిధి సభలు జరిగాయన్నారు. 1925లో సంఘ్ ప్రారంభమైనప్పటి నుంచీ అనేక రకాల సమస్యలు, అవకాశాల నడుమ సంస్థ వృద్ధి చెందుతూ వచ్చిందన్నారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో గత విజయదశమి శుభావసరాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. వాటితో పాటు శతాబ్ది సంవత్సర కార్యక్రమాలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ విభిన్న కార్యక్రమాలలో కార్యకర్తలు విశాలమైన ప్రణాళికతో, కష్టపడి పనిచేయడంతో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. సమాజంలోని బంధువులు కూడా హర్షపూర్వకంగా వాటిని స్వాగతించి సహకారం, మద్దతు అందించారు. సంఘ నిర్మాణంలో సమాజంలోని వివిధ వర్గాలు, స్థాయిలకు చెందిన బంధువులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో గొప్ప సహకారం అందించారు. ఈ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించడం ద్వారా సంఘానికి సంస్థాగతంగా ఎంతో లాభం కలిగింది. సమాజంలోని చిన్న చిన్న స్థాయిల వరకు చేరుకోవడంలో మంచి విజయాన్ని సాధించాం. గృహ సంపర్క కార్యక్రమం ద్వారా సంఘం యొక్క ఆలోచనలు దూర ప్రాంతాల వరకు, ఇంటింటికి చేరాయి. సద్భావ సమావేశాలు,పౌర సమావేశాల ద్వారా సమాజంలో సానుకూల ఆలోచనలు, కార్యచైతన్యం పెరిగింది. సంఘం చేస్తున్న పనిని ప్రజలు సమగ్రంగా అర్థం చేసుకుంటూ దేశ జీవితంలో సంఘం నుండి మరింత సేవలను ఆశిస్తున్నారు. “పంచ పరివర్తన” వంటి అంశాలకు కూడా విస్తృత స్వాగతం లభించింది. సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి మరియు సామాజిక కార్యాలపై ఆసక్తి పెరుగుతోందన్నారు.2025--26 సంవత్సరం శతాబ్ది సంవత్సరం కావడంతో శతాబ్ది కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని పర్యటనల ప్రణాళిక రూపొందించబడింది. మొత్తం 22 ప్రాంతాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ గారి పర్యటనలు జరిగాయి. సామాజిక సద్భావ సమావేశాలు, ప్రముఖ పౌరులతో సమావేశాలు, హిందూ సమ్మేళనాలు, సమాజంలో ప్రభావవంతులైన వ్యక్తులతో సంభాషణలు వంటి కార్యక్రమాలు అన్ని ప్రాంతాలలో నిర్వహించబడ్డాయి. కొన్ని ప్రాంతాలలో యువ పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు మరియు జనజాతి బంధువులతో ప్రత్యేక సంభాషణ కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. సంఘం 100 సంవత్సరాల ప్రయాణాన్ని ప్రజల ముందుంచి వారి సందేహాలకు సమాధానం ఇచ్చి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దేశంలోని నాలుగు మహానగరాలు – ఢిల్లీ, బెంగళూరు, కోల్కతా, ముంబైలో “సంఘం 100 సంవత్సరాలు – కొత్త దిశలు” అనే అంశంపై ఉపన్యాస శ్రేణులు నిర్వహించబడ్డాయి. సమాజంలోని ప్రముఖ వ్యక్తులను ఆహ్వానించారు. వివిధ దేశాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మొత్తం 55 దేశాలకు చెందిన విద్యా, పరిపాలన, పరిశ్రమ మరియు సామాజిక రంగాల ప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారన్నారు.గృహ సంపర్క కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మోహన్ భాగవత్ ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆమె నివాసంలో కలుసుకొని సంఘ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఇతర ప్రముఖులతో కూడా సమావేశాలు జరిగాయి. అండమాన్, రాయపూర్, సోనేపూర్ మరియు దేవగిరి ప్రాంతాలలో నిర్వహించిన హిందూ సమ్మేళనాలలో పాల్గొన్నారు. ఫిబ్రవరిలో పఠాన్కోట్ మరియు అంబాలాలో స్వయంసేవకుల ఏకీకరణ కార్యక్రమాలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆధ్యాత్మిక, ధార్మిక రంగాల ప్రముఖులతో సమావేశమై వారి ఆశీర్వాదాలు పొందారు. ముని మహాశ్రమణ్ జీ, ముని రత్నసుందర్ జీ, పూరీ పీఠ శంకరాచార్య నిశ్చలానంద సరస్వతి జీ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన శ్రీ శ్రీ రవిశంకర్ జీ, రామదేవ్ మిషన్‌కు చెందిన దాజీ పటేల్ జీ, యోగి భావనాథ్ జీ, ప్రసిద్ధ కథాకారుడు రమేశ్ భాయ్ ఓజా జీ, జగద్గురు వివేకానంద సరస్వతి జీ వంటి ప్రముఖులను కలుసుకొని వారి ఆశీర్వాదాలు పొందారు.సంఘ్ 1925లో ప్రారంభమైనప్పటి నుంచీ అనేక రకాల సవాళ్ళు, అవకాశాల నడుమ సంస్థ వృద్ధి చెందుతూ వచ్చింది. దేశవ్యాప్తంగా మొత్తం 55,683 స్థలాల్లో =ూా దైనందిన శాఖలు 88,949 నడుస్తున్నాయి. గడచిన ఐదారేళ్ళుగా శాఖలు, పాల్గొంటున్నవారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరుగుతోంది. వీటితో పాటు 32,606 శాఖా మిలన్లు (వీక్లీ), 13,211 నెలవారీ శాఖలు (మండలి) నడుస్తున్నాయని, మొత్తంగా దైనందిన శాఖలు, మిలన్లు, మండలితో కలిపి 1,90,449 శాఖాపరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.తెలంగాణలో మొత్తం 2,112 స్థలాలలో 3,492 శాఖలు నడుస్తుండగా గతేడాదితో పోల్చితే 375 కొత్త శాఖలు ప్రారంభమయ్యాయని, వారంవారీ సాప్తాహిక్ మిలన్లు 337, నెలవారీగా 69 శాఖలు జరుగుతున్నాయని వివరించారు.అఖిలభారత స్థాయిలో కార్యస్థితి (2026):మొత్తం మండలాలు: 59,004శాఖాయుక్త: 32,305పూర్ణ: 2,620తెలంగాణ:మండలాలు: 1,616.శాఖాయుక్త: 1,329బస్తీలు: 1504శాఖాయుక్త: 1244ప్రస్తుతం సేవాఅఖిల భారతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలు 96045మన ప్రాంతం లో సేవా773 స్థలలో 1823 కార్యక్రమాలుహిందూ సమ్మేళనాలు37/46 ప్రాంతాల సమాహారం స్థలాలు. గ్రామాలు 23,143 (తెలంగాణ 1000 అంచనా)బస్తీలు 13,905 (తెలంగాణ 1000 అంచనా)పాల్గొన్నవారు 1,55,95,124పురుషులు 1,93,40,087 మొత్తం 3,49,35,211 (తెలంగాణ 15,00,000 అంచనా)ప్రతిష్ఠిత వ్యక్తుల కార్యక్రమాలు: 46ఆహ్వానితులు 15,983పురుషులు 7,814మాతలు 557మొత్తం 8,371సంఘ శతాబ్ది -- విజయదశమి అఖిలభారత:ఉత్సవాలు 62,555తరుణ 27,08,186బాల 5,36,955మొత్తం32,45,141గణవేష 25,45,818తెలంగాణ:ఉత్సవాలు 4,507తరుణ 2,00,532బాల 53,748 మొత్తం 2,54,280మహిళలు 39,611గణవేష 78,184జనసంపర్క అభియాన్37/46 ప్రాంతాల సమాహారంఅఖిలభారత:గ్రామాలు: 3,89,465బస్తీలు: 31,143ఇళ్ళు: 10,02,12,162కరపత్రాలు: 9,11,88,203పుస్తకాలు: 84, 13,552తెలంగాణ:గ్రామాలు: 8,126బస్తీలు: 1,504ఇళ్ళు: 24,98,347కరపత్రాలు: 29,00,000పుస్తకాలు: 1,30,000విశేష వ్యక్తులు: 3,560జట్లు: 10,771 అని వివరించారు.

# 20న కాచిగూడఉచిత మెగా వైద్య శిబిరం




హైదరాబాద్ మార్చ్ 18 (నగరనిజం న్యూస్ );: ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఈ నెల 20న కిమ్స్ సన్ షైన్ సహకారంతో కాచిగూడలోని మున్నూరు కాపు విద్యార్థి గృహంలో నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక ట్రస్టీ కుటుంబ సభ్యులు దదువై రాఘవేం దర్ తెలిపారు. సోమవారం ఆకుల పాండురంగారావు, మంద సూర్యప్ర కాష్, రాధాకృష్ణ, డా.రామచందర్, డా. అనురాధ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

# కుర్మపల్లి గ్రామ ప్రజలందరికీ ‘ ఉగాది ‘ శుభాకాంక్షలు

**కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకోవాలి**
**ఈ ఏడాది నిండూ ఆశలతో పులకించాలి**
**పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లు కళకళలాడాలి**
**కుర్మపల్లి గ్రామ ఉపసర్పంచ్ పుష్పాల శ్రీశైలం**



ఇబ్రహీంపట్నం, మార్చి 18 ( నగరనిజం ) : తెలుగు నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ ఉగాది పర్వదినం సందర్భంగా కుర్మపల్లి గ్రామ ఉపసర్పంచ్ పుష్పాల శ్రీశైలం బుధవారం కుర్మపల్లి గ్రామ ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పాల శ్రీశైలం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఉగాది పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, తీపి, చేదు, వగరు, పులుపు కలగలిపిన షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడని, సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట,సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తోందన్నారు. ఈ పర్వదినాన పంచాంగ శ్రావణం జరుపుకోవడంతో పాటు రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉంటాయో తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈ తెలుగు నూతన సంవత్సరాదిలో కొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, ఆకాంక్షించారు. ఈ తెలుగు సంవత్సరంలో రైతులకు, మహిళలకు, అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కార్మికులకు, యువతకు మంచి జరగాలని, అన్ని రంగాల్లో విజయం చేకూరాలని భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నామన్నారు. తెలుగు సంవత్సరం ప్రధానంగా రైతులకు బాగా వర్షాలు పడి, పంట దిగుబడి బాగా రావాలని వ్యవసాయ రంగంలో లాభాలు రావాలని, రైతులకు లాభం చేకూరాలని కోరుకుంటున్నామన్నారు. ఉగాది వేడుకలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకోవాలన్నారు. కొత్త ఆశలతో ముందుకెళ్లాలన్నారు. ఈ సంవత్సరం ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మేలు చేకూరాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని కోరారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాక్షించారు. ఈ ఏడాది ముఖ్యంగా ప్రజలకు, రైతులకు మంచి జరగాలని పుష్పాల శ్రీశైలం ఆకాంక్షించారు.

# వ్యాపార రంగంలో యువత రాణించాలి
# ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్




ద

చౌటుప్పల్ 18 మార్చి (నగర నిజం) : వ్యాపార రంగంలో యువత రాణించాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ ఆకాంక్షించారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో తంగడపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గాన్విక కిరాణం దుకాణాన్ని బుధవారం అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.వ్యాపార ప్రోత్సాహకంలో భాగంగా 25 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందడం సంతోషకరమని పేర్కొన్నారు.ఫౌండేషన్ ఎప్పుడూ కష్టాల్లో ఉన్నవారికి, కొత్తగా ఎదగాలనుకునే వారికి అండగా ఉంటుందని తెలిపారు.చిన్న చిన్న వ్యాపారాలను మనమందరం ప్రోత్సహించిన్నప్పుడే స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్ ,ఆలె చిరంజీవి,ఉదరి యాదయ్య, ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చందన స్కూల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు




చౌటుప్పల్ 18 మార్చి (నగర నిజం) :చౌటుప్పల్ స్థానిక చందన స్కూల్ లో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పండగలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ అవ్వరు రామేశ్వరి అధ్యాపక బృందంతో కలిసి ఉగాది పచ్చడి చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనం ఇప్పుడు విశ్వస నామ సంవత్సరం పూర్తి చేసుకుని పరాభవ నామ సంవత్సరానికి అడుగుపెడుతున్నా మని, ప్రతి సంవత్సరం ఈ పండుగ జరుపుకుంటామని,ఉగ అంటే నక్షత్ర గమనం అని ఆది అంటే మొదలు అని,ఈరోజే బ్రహ్మ సృష్టి నిర్మించడంప్రారంభించారని, ఉగాది రోజున షడ్రుచుల పచ్చడి చేసి ప్రసాదంగా స్వీకరిస్తారని మధురానుభూతుల తీపి, కష్టాల చేదు, సమస్యలతో మింగుడుపడనికారం,బాధల ఉప్పు,కడగండ్ల పులుపు, అపజయాల వగరు వంటి షడ్రుచుల ఉగాదిపచ్చడి చేస్తామని వివరించారు. అనంతరంవిద్యార్థిని విద్యార్థులతో కలసి ఉగాది పచ్చడి తాగి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, పద్మ,అర్చన,గీత,జగదీశ్వరి, జీ స్వప్న, లావణ్య,ఉష,దీప, తేజశ్రీ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ (మం) లోని నర్ఖూడ వద్ద సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు**
**ముఖ్యఅతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**ప్రధాని నరేంద్ర మోడీపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రశంసల జల్లు**
**ఇరాన్ పై ఇజ్రాయెల్ అమెరికా వార్ నేపథ్యంలో ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు తొంగి చూస్తున్నాయన్న ఎమ్మెల్యే**
**ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సర్పంచ్ శేఖర్ యాదవ్ ను అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**




రాజేంద్రనగర్, మార్చి 18(నగరనిజం ప్రతినిధి):రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రశంసించారు. రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ కూడా ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా ప్రజలంతా కలిసిమెలిసి జీవిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దేశాల యుద్ధం నేపథ్యంలో ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు తొంగి చూసేలా నరేంద్ర మోడీ పాలన సాగుతోందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రశంసల జల్లు కురిపించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్ఖూడ వద్ద స్థానిక సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ను అభినందించారు. సర్పంచ్ గా విజయం సాధించాక తొలిసారిగా ఆయన సర్పంచ్ హోదాలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం అభినందనీయమన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని చెప్పారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలంతా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవిస్తున్నారని ప్రశంసించారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై సైతం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రశంసల జల్లు కురిపించారు. ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దేశాల యుద్ధం నేపథ్యంలో ఆయా దేశాల్లో ప్రజలంతా అల్లాడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో భారత దేశంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండేలా మోడీ పాలన సాగుతోందని ఆయన కితాబిచ్చారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు పొంగి చూసేలా చేసిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కొనియాడారు. కుల మతాలకు అతీతంగా సోదర భావంతో మెలుగుతూ రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఇవ్వడం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, నార్సింగిమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి, నర్ఖూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ నీరటి మహేష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నేతలు తాజ్ బాబా, మహమ్మద్ నజీర్ బాయ్, హీరేకార్ శివాజీ, గుంటి ప్రవీణ్, బంగారం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అద్భుతంగా రాణిస్తూ జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం, (నగర నిజం బ్యూరో)మార్చి 18:గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక విభాగాలు, రంగాలలో మహిళలు రాణిస్తూ ఖమ్మం జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొంత ఆలస్యం జరిగినప్పటికీ పండుగ వాతావరణంలో నేడు మహిళా దినోత్సవ వేడుకలు జరుపు కోవడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక విభాగాలలో మహిళలు బాగా రాణిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ అనేక అంశాలలో ఖమ్మం జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచుతున్నారని తెలిపారు.మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, షీ టీమ్స్, భరోసా, ఇందిరా మహిళా శక్తి వంటి అనేక కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్య, వైద్యం అన్ని రంగాలలో ఖమ్మం జిల్లా ముందుండేలా ఉద్యోగినులు, సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిపాలనలో మహిళా ఉద్యోగినులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మహిళా శిశు సంక్షేమ శాఖలో అనేక నూతన కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. మంచి పనితీరుతో విధులు నిర్వహిస్తున్న మహిళ సిబ్బందికి నేడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు భద్రత కల్పించే విధంగా సఖి కేంద్రం పనిచేస్తుందని అన్నారు. అనంతరం డి.ఆర్.ఓ. పద్మశ్రీ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో మహిళా ఉద్యోగినులు, జిల్లా అధికారులు, సిడిపిఓ., డి.హెచ్.ఈ. డబ్ల్యూ సఖీన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టి ఎల్ ఐ ఎఫ్ పద్ధతి లో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ లో వెన్నెముక సమస్యలకు మెరుగన్న వైద్యం




ఖమ్మం: (నగర నిజం బ్యూరో) మార్చి 18,ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన కందుల సూరమ్మ వయసు 55 సంవత్సరాలు అత్యంత తీవ్రమైన వెన్నుపూస నొప్పితో బాధపడుతూ హాస్పిటల్ కు వచ్చిందని వెంటనే ఎక్రే తీసి ఎం ఆర్ ఐ స్కానింగ్ చెయ్యగా వెన్నుపూస ముందుకు జారి నరాలు బలహీనతగా మారాయని గుర్తించి ఆమెకు చాలా మెరుగైన పద్ధతి లో టి ఎల్ ఐ ఎఫ్ ( ట్రాన్స్ఫర్నల్ లంబా ఇంటర్ బాడీ ఫీజనల్ సర్జరీ ) ని చేసి జారిన వెన్నుపూసను యధావిధి స్థానానికి తీసుకొచ్చి ఫిక్స్ చేశామని అన్నారు . ఈ సర్జరీలో నరాలు డ్యామేజ్ అయే పరిస్థితులు ఏర్పడతాయి సమ్ టైం ఆ నరాల్లో ఉండే బలం తగ్గిపోతుందని అన్నారు . ఎక్కువ శాతం ఒంగి లేదా బరువు పనులు చేసే వారికి ఈ సమస్య వస్తుందని దీనివలన డే బై డే పనులు చేసుకోవడానికి చాలా ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు . అత్యంత క్లిష్టమైన వెన్నెముక సమస్యల పరిష్కారంలో కూడా డాక్టర్ మదుకిరణ్ ఎంతో నమ్మకమైన వైద్యులు . గతంలో విఫలమైన సర్జరీలను సరిచేయడం ( రివషన్ సర్జరీస్ ) , వెన్నెముకలో పలుచోట్ల ఎముకలను అతికించడం (మల్టీ – లెవెల్ ఫ్యూషన్స్) , తీవ్రమైన వెన్నెముక గాయాలు మరియు కణితుల (తుమర్స్ ) వంటి కేసులను ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తారు . ఆపరేషన్ కంటే ముందే కంప్యూటర్ సహాయంతో చేసే ప్లానింగ్, ఆపరేషన్ సమయంలో నరాలకు హాని జరగకుండా చూసి 'న్యూరో–మానిటరింగ్' వంటి పద్ధతుల ట్రీట్మెంట్ చేస్తారన్నారు .సంక్లిష్టమైన వెన్నెముక వైకల్యాల శస్త్రచికిత్స సవరణ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ కేర్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నారు . సింగపూర్లోని (ఎన్ యూ హెచ్ ఎస్ )తో సహా ప్రముఖ అంతర్జాతీయ సంస్థలలో శిక్షణ పొంది స్కోలియోసిస్ సవరణ , మోషన్ ప్రిజర్వింగ్ వెన్నెముక ప్రక్రియలు మరియు నొప్పిని, కోలుకునే సమయాన్ని మరియు శస్త్రచికిత్స ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే హై–ప్రిసిషన్ మినిమల్టీ ఇన్వాసివ్ టెక్నిక్స్లో చేసిన కృషికి విస్తృత గుర్తింపు పొందారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు , బాలకృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్‌లో తైక్వాండో సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం





హయత్ నగర్, మార్చి 18 (నగర నిజం) హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తైక్వాండోలో 30 గంటల ఆత్మరక్షణ సర్టిఫికేట్ కోర్సును ప్రారంభించారు. కళాశాల అంతర్గత నిబంధనల విభాగం మరియు మహిళా సాధికారత విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులను ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో తీర్చిదిద్దేందుకు, వ్యక్తిగత భద్రతను పెంపొందించేందుకు ఇటువంటి కోర్సులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మరక్షణ శిక్షణ అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది, అంతర్గత నిబంధనల విభాగం కన్వీనర్ డాక్టర్ కె. అనితలను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి. ఇందిర, డాక్టర్ గీతా నాయక్, డాక్టర్ ఆర్. రమాదేవి, డాక్టర్ పి. రామదేవి, డాక్టర్ శారద, ప్రొఫెసర్ నాగేంద్ర తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



**శ్రీ పరాభావ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.ఈ పరాభావ నామ సంవత్సరంలో మీ కుటుంబానికి ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం మరియు శాంతి కలగాలని కోరుకుంటున్నాను.కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.**
**మీ.ఆలేటి రంగేశ్వరి నాయుడు.**
**ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు.**
**ఎల్బీనగర్/నగర నిజం**

# శ్రీ తూళ్ళ దేవేందర్ గౌడ్ ఘనంగా 73 వ జన్మదిన వేడుకలు



ఎల్బీనగర్, మార్చి 18 (నగర నిజం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంశాఖ మంత్రివర్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ప్రజల ప్రియ నాయకుడు 'శ్రీ తూళ్ళ దేవేందర్ గౌడ్' 73వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో "అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ శ్రీ లతా గౌడ్" మరియు "అఖిల భారత గౌడ సంఘం మేడ్చల్ వైస్ ప్రెసిడెంట్ పోలేగోని శ్రావణ్ కుమార్ గౌడ్" పాల్గొని, దేవేందర్ గౌడ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సికింద్రాబాద్ వీధుల్లో 'సురక్షితాహారం' విప్లవం

**500 మంది విక్రేతలకు ఫుడ్ సేఫ్టీ ట్రేనింగ్ అండ్ సర్టిఫికేషన్ శిక్షణ**



మేడ్చల్ మార్చి 18(నగర నిజం)మన నగర వీధుల్లో దొరికే ఘుమఘుమలాడే స్ట్రీట్ ఫుడ్ అంటే ఎవరికి ఇష్టం ఉండదు ? అయితే, ఆ రుచికి 'సురక్షితం' అనే హామీ తోడైతే ? సరిగ్గా ఇదే లక్ష్యంతో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక అద్భుతమైన ముందడుగు పడింది. మంగళవారం సికింద్రాబాద్‌లో 500 మందికి పైగా వీధి ఆహార విక్రేతలకు ఫుడ్ సేఫ్టీ ట్రేనింగ్ అండ్ సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ దక్షిణ ప్రాంత కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ, నగరంలో ఆరోగ్యకరమైన ఆహార సంస్కృతికి నాంది పలికింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఆహారాన్ని విక్రయించే వారు కేవలం వ్యాపారులు మాత్రమే కాదని వేలాది మంది ప్రజలకు ఆహారాన్ని అందించే బాధ్యత కలిగిన వారన్నారు. ఆహారం విక్రయించే వ్యాపారులు పాటించే పరిశుభ్రత వల్ల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. అనంతరం ఆహార భద్రతా నిపుణులు డా. అంజనేయులు చాగంటి మాట్లాడుతూ ఆహార విక్రేతలకు క్షేత్రస్థాయిలో అవసరమైన మెళకువలను నేర్పించారు. ఆహారం వడ్డించే వారు చేతులు కడుక్కోవడంతో పాటు తలపాగాలు ధరించడంతో పాటు ఈగలు, దుమ్ము పడకుండా ఆహారాన్ని భద్రపర్చాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన ప్రతి విక్రేతకు ప్రత్యేక శిక్షణ కిట్లు అందజేశారు. అనంతరం శిక్షణ పొందిన పలువురు మాట్లాడుతూ ఇప్పటి వరకు మాకు రుచి గురించి మాత్రమే తెలుసు, కానీ ఈ శిక్షణ ద్వారా సురక్షితంగా ఆహారాన్ని ఎలా అందించాలో నేర్చుకున్నామని ఇది మాపై కస్టమర్లకు నమ్మకాన్ని పెంచుతుంది అని సంతోషం వ్యక్తం చేశారు. శిక్షణ అనంతరం శిక్షణ పొందిన మందికి ఫుడ్, హైజిన్ కిట్స్, ట్రైనింగ్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, అదనపు కలెక్టర్ కధిరవన్ పలాని, ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలంగాణ డైరెక్టర్ బాలునాయక్ కేతవత్, ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలంగాణ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన, నిందితులకు 3 ఏళ్ల జైలు శిక్ష:

**నిందితులకు చెరో లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.2 లక్షల జరిమానా**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్.**



మెదక్ బ్యూరో: నగర నిజం :మెదక్: హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వాచ్‌మెన్ స్వామి, అటెండర్ రాజుకు కోర్టు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. విద్యార్థినుల భుజాలపై చేతులు వేయడం, వారు బట్టలు మార్చుకునే సమయంలో రహస్యంగా గమనించడం వంటి ఘటనలపై ఆగష్టు 2018 లో ఫిర్యాదు అందినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనపై అప్పటి తూప్రాన్ ఎస్ఐ నాగార్జున గౌడ్ కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి ఐఓలు డీఎస్పీ తూప్రాన్ రాంగోపాల్ రావు, కిరణ్ కుమార్‌లు పూర్తి సాక్ష్యాలను సేకరించారు. ప్రస్తుత ఐఓ గంగారాజు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య సమర్థవంతంగా వాదనలు వినిపించగా, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితులకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు చెరో లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.2 లక్షల జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కేసులో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ నాగరాజు, భరోసా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేతా తదితరులు సహకరించినట్లు ఎస్పీ వివరించారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్యను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ' ఉగాది ' శుభాకాంక్షలు

**కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకోవాలి**

**ఈ ఏడాది నిండూ ఆశలతో పులకించాలి**

**పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లు కళకళలాడాలి**

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరూరి ప్రసన్న కుమార్ శర్మ**



ఇబ్రహీంపట్నం, మార్చి 18 ( నగరనిజం ) : తెలుగు నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ ఉగాది పర్వదినం సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరూరి ప్రసన్న కుమార్ బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ శర్మ ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఉగాది పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, తీపి, చేదు, వగరు, పులుపు కలగలిపిన షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడని, సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట,సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తోందన్నారు. ఈ పర్వదినాన పంచాంగ శ్రావణం జరుపుకోవడంతో పాటు రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉంటాయో తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈ తెలుగు నూతన సంవత్సరాదిలో కొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, ఆకాంక్షించారు. ఈ తెలుగు సంవత్సరంలో రైతులకు, మహిళలకు, అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కార్మికులకు, యువతకు మంచి జరగాలని, అన్ని రంగాల్లో విజయం చేకూరాలని భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నామన్నారు. తెలుగు సంవత్సరం ప్రధానంగా రైతులకు బాగా వర్షాలు పడి, పంట దిగుబడి బాగా రావాలని వ్యవసాయ రంగంలో లాభాలు రావాలని, రైతులకు లాభం చేకూరాలని కోరుకుంటున్నామన్నారు. ఉగాది వేడుకలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకోవాలన్నారు. కొత్త ఆశలతో ముందుకెళ్లాలన్నారు. ఈ సంవత్సరం ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మేలు చేకూరాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని కోరారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాక్షించారు. ఈ ఏడాది ముఖ్యంగా ప్రజలకు, రైతులకు మంచి జరగాలని ప్రసన్న కుమార్ శర్మ ఆకాంక్షించారు.

# కాగ్న నది నీరు ఇంటింటి సరఫరాకు కసరత్తు

**మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్రెడ్డి**







నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చి 18 వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో ప్రజలు త్రాగు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న నీటి సరఫరాతో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు చర్యలు వేగవంతం అవుతున్నాయి.గతంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కాగ్న నది నుండి పట్టణంలోని ప్రతి ఇంటింటికి త్రాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు కసరత్తు కొనసాగుతోంది.దీనిలో భాగంగా బుధవారం రోజు తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు కలిసి కాగ్న నది పంపు హౌస్‌ను సందర్శించారు.త్రాగు నీరు పట్టణంలోని ప్రతి ఇంటింటికి సరఫరా చేయడానికి అమలు, సాంకేతిక అంశాలు, అవసరమైన వనరులు తీసుకోవాల్సిన చర్యలపైఅధికారులు సమగ్రంగా చర్చించారు.పట్టణ ప్రజలకు తగిన మోతాదులో శుద్ధి చేసిన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని నిర్ణయించారు.తాండూర్ ప్రజలకు శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం కట్టుదిట్టంగా ముందుకు సాగుతోందని మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి అన్నారు.

# ఇంద్రేశం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

**అనుమతి లేని కట్టడాలు కూల్చివేస్తాం: మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి హెచ్చరిక**

**ముందే మేల్కొన్న యంత్రాంగం.. టాస్క్ ఫోర్స్ అధికారులకు లేఖలు**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**




నగర నిజం,మార్చి 18సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ యంత్రాంగం సీరియస్ అయింది.నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.కలెక్టర్ దృష్టికి వెళ్లకముందే చర్యలు ప్రారంభంఇటీవల అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్‌కు అందిన ఫిర్యాదుల నేపథ్యంలో కమిషనర్ స్పందిస్తూ..ఈ వ్యవహారంపై మున్సిపల్ శాఖ ముందే అప్రమత్తమైందని తెలిపారు. ప్రజలు ఫిర్యాదు చేయకముందే తాము జిల్లా కలెక్టర్‌కు పూర్తి సమాచారంతో లేఖ రాశామని, అలాగే అక్రమ కట్టడాల నియంత్రణ కోసం సంబంధిత టాస్క్ ఫోర్స్ అధికారులకు కూడా సమాచారం అందించామని వివరించారు.మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా నూతన నిర్మాణాలు చేపట్టే ముందు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా బిల్డింగ్ పర్మిషన్ పొందాలని ఆయన సూచించారు.పర్మిషన్ లేకుండా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదు. ఇప్పటికే కొన్ని అక్రమ నిర్మాణాలను గుర్తించాం, వాటి కూల్చివేతకు తగిన చర్యలుకొనసాగుతున్నాయి"అని హెచ్చరించారు.నగరాభివృద్ధి నియమాలను పాటించడం ద్వారా భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు.అక్రమ కట్టడాల వల్ల డ్రైనేజీ, రహదారుల విస్తరణ వంటి పనులకు ఆటంకం కలుగుతుందని,అందుకే ప్రజలు చట్టాలను గౌరవించి మున్సిపాలిటీ నుండి ముందస్తు అనుమతులు తీసుకున్న తర్వాతే పనులు మొదలుపెట్టాలని కోరారు.

# తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్

నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చి 18 :తెలంగాణ స్టేట్ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇక నుండి ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంటు ఇవ్వవద్దని సర్కులర్ జారీ చేయడాన్ని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో ఇప్పటికే చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారనిఈ చిన్న ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ను ఇక నుంచి ఇవ్వమని చెప్పడం సమంజసం కాదని ఆర్టీసీ కార్మికులందరూ దీనిని వ్యతిరేకిస్తారని అందువలన వెంటనే మేనేజింగ్ డైరెక్టర్ దీనిని పునఃపరిశీలించి ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ రద్దు చేసిన సర్కులర్ ను ఉప సంహరించుకోవాలని హనుమంతు ముదిరాజ్ మేనేజింగ్ డైరెక్టర్ ని కోరడం జరిగింది.ప్రస్తుతము ఆర్టీసీలో పని భారం పెరిగిపోయి అనేక ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో ఇంకా కావాలంటే కొత్త రాయితీలు ప్రకటించాలి. కాని ఉన్న రాయితీలను తీసివేసి ఆర్టీసీ ఉద్యోగులకు నిరుత్సాహానికి గురి చేయవద్దని ఇప్పటికే చట్టవ్యతిరేక డ్యూటీలతో పెరిగిన పని భారంతో, యాజమాన్యం వేధింపులతో సతమతం అవుతున్నారని, కార్మికులు చేసిన కష్టాన్ని గుర్తించి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దీనిపైన దృష్టి కేంద్రీకరించి ఇట్టి సర్కిలను రద్దుచేయించి ప్లానింగ్ ఇంక్రిమెంట్ను కంటిన్యూ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ హనుమంతు ముదిరాజ్ కోరారు.


# నగర నిజం ఎఫెక్ట్

**చిన్న శంకరంపేటలో అక్రమ కేటాయింపులపై అధికారుల స్పందన.**

**ఇంటి నంబర్లు, అసెస్మెంట్ల అక్రమ కేటాయింపులపై నోటీసులు జారీ**


**డిపిఓ యాదయ్య సస్పెన్షన్‌కు డిమాండ్ -- హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన ఆరోపణలు**

**డిఎల్పిఓ, ఎంపీఓలతో అత్యవసర సమావేశం నిర్వహించిన ఉన్నతాధికారులు**


నగరనిజం

మెదక్ జిల్లా డిపిఓ యాదయ్య సస్పెన్షన్‌కు డిమాండ్
హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన ఆరోపణలు

- చిన్న శంకరంపేటలో అక్రమ ఇంటి నంబర్లు, అసెస్మెంట్ కేటాయింపులపై దప్పు ఎల్లయ్య ఫిర్యాదు


GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DIVISIONAL PANCHAYAT OFFICER, MEDAK

NO. 70 /B1/2026-Pts., Enquiry Notice Dt: 17.03.2026.

Sub: Suits – Panchayats - Gram Panchayat & Mandal Shankarampet (R) - W.P. No. 3164 of 2026 filed by Sri Dappu Yellaiah S/o Rajaiah – Enquiry fixed on 23.03.2026 at 11:00 AM at Gram Panchayat Shankarampet (R) - Notice issued for attending the enquiry – Intimation - Reg.

Ref: 1) Orders of the Hon'ble High Court Hyderabad in W.P.No. 3164 of 2026 dt.03.02.2026.

2) .Lr. No. 404/A1/2026-Pts, Dt: 13.03.2026 of the District Panchayat Officer, Medak.

&&&

The Hon'ble High Court has passed orders dt.03.02.2026 in Writ Petition No. 3164 of 2026 that ", the Writ Petition is disposed of directing respondent No. 3, to complete the enquiry by duly affording an opportunity of personal hearing to the concerned including respondent No. 8 and pass appropriate orders strictly in accordance with law.

Through the reference 2nd cited, the District Panchayat Officer, Medak, has appointed an Inquiry Officer to enquire into the matter and submit a report.

In view of the above, the Divisional Panchayat Officer, Medak, has decided to conduct the enquiry on 23.03.2026 at 11:00 AM in the Gram Panchayat Shankarampet (R).

Therefore, the Appellant, Respondents, and the following concerned officers are directed to attend the enquiry with valid proofs and documents on 23.03.2026 at 11:00 AM at office of the Gram Panchayat Shankarampet (R) without fail.

Divisional Panchayat Officer,
Medak Division.

TO
Sri Dappu Yellam S/o Rajaiah R/o Shankarampet Gram Panchayat & Mandal
Sri Dappu Yashoda W/o Yellam R/o Shankarampet Gra mpanchayat & Mandal
Sri Dappu Narsaiah W/o Rajaiah R/o Shankarampet Gra mpanchayat & Mandal
The Panchayat Secretary Gram Panchayat & Mandal Shankarampet is directed to serve the notice to the concerned person with proper acknowledgement and send the same to this office.
Copy to the Mandal Panchayat Officer, MPP Shankarampet®
Copy submitted to the District Panchayat Officer Medak for kind information.

మెదక్ బ్యూరో : నగర నిజం :చిన్న శంకరంపేట మండల కేంద్రంలో అక్రమంగా ఇంటి నంబర్లు, అసెస్మెంట్ నంబర్లు, పీటీఐఎన్ నంబర్లు కేటాయించిన వ్యవహారం "నగర నిజం"లో ప్రచురితమైన కథనంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ వార్తకు స్పందించిన అధికారులు సంబంధిత




అధికారులకు నోటీసులు జారీ చేశారు.ఈ నేపథ్యంలో మెదక్ జిల్లా డిపిఓ యాదయ్య రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ హైకోర్టు ఉత్తర్వులను పాటించలేదని ఆరోపిస్తూ, ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని చిన్న శంకరంపేటకు చెందిన దప్పు ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జాయింట్ కలెక్టర్ నగేష్‌కు వినతిపత్రం సమర్పించారు.మండల కేంద్రంలోని ఖాళీ స్థలాలకు అక్రమంగా ఇంటి నంబర్ (1–30–40/దీ), అసెస్మెంట్ నంబర్ (1318), పీటీఐఎన్ నంబర్ (320691701318) కేటాయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై గతంలోనే ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని ఎల్లయ్య తెలిపారు.గ్రామ పంచాయతీ సెక్రటరీపై సివిల్ సర్వీసెస్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఆలస్యంగా 2025 డిసెంబర్ 29న మాత్రమే ఛార్జ్ మెమో జారీ చేశారని ఆయన పేర్కొన్నారు.అయితే, అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, రాత్రివేళల్లో కూడా పనులు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే బేస్‌మెంట్, స్లాబ్ స్థాయి పిల్లర్లు పూర్తయ్యాయని తెలిపారు.డిసెంబర్ 31న తహసీల్దార్‌కు, జనవరి 5న ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎల్లయ్య విమర్శించారు.అక్రమంగా కేటాయించిన నంబర్లను వెంటనే రద్దు చేసి, కొనసాగుతున్న నిర్మాణాలను నిలిపివేయాలని జిల్లా అధికారులను కోరారు. ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇక ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు డిఎల్పిఓలు, ఎంపీఓలతో సమావేశం నిర్వహించి తదుపరి చర్యలపై చర్చించారు.ఆర్టీసీ కార్మికులకు ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ రద్దు సర్కులర్ ను ఉపసంహరించుకోవాలి.

# తాండూర్ లో గుట్టుగా గంజాయి విక్రయాలు..!

**వలస బీహారి కూలీ వద్ద 3కిలోల గంజాయి స్వాధీనం**

**అరెస్టు రిమాండుకు తరలింపు**

**వివరాలు వెల్లడించిన ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 18::తాండూర్ లో గుట్టుగా గంజాయి విక్రయిస్తున్న వలస బీహారి కూలీని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.బుధవారం వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్(ఏఈఎస్) శ్రీనివాస్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. తాండూరు మండలం గౌతాపూర్ సమీపంలోని ఓ పాలిషింగ్ యూనిట్లో బీహార్ రాష్ట్రంకు చెందిన ఎండి ముస్తకిమ్ కార్మికుడుగా పనిచేస్తున్నాడు. అయితే అతను గుట్టుగా గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది.వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ కె.విజయభాస్కర్, అసిస్టెంట్ సూపరిడెంట్ శ్రీనివాస్ రెడ్డిల ఆదేశాల మేరకు తాండూరు ఎక్సైజ్ సీఐ రాని, ఎస్ఐ రవికుమార్, బృందం దాడులు నిర్వహించారు. నిందితుడు ముస్తకిమ్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి సుమారు రూ. 90వేల విలువైన 3.6కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బీహార్ నుంచే గంజాయిని తీసుకవచ్చి ఇక్కడ విక్రయాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందని ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది భీమయ్య, రవికిశోర్, రమేష్, రాజేందర్, మహేష్, సతీష్ పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

**ప్రజల సహకారంతో శాంతి భద్రతల బలోపేతం**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఐపీఎస్**



వనపర్తి జిల్లా నగర నిజం మార్చి 18:(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు తెలుగు నూతన సంవత్సరం పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, సుభిక్షం నిండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు సురక్షితంగా, ఆనందంగా పండుగను జరుపుకోవాలని, ముఖ్యంగా రహదారి భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. పండుగ సందర్భాల్లో అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధులను మరింత నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ ఉగాది పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఎస్పీ గారు హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



రాయికల్ మార్చి 18 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగారావుపేట గ్రామానికి చెందిన గోరే మియాకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కు.ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అవసరంలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్ముల గంగారెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలి... లేదంటే ఉద్యమం తీవ్రం: బీజేపీ నేతల హెచ్చరిక



ఎల్బీనగర్, మార్చి 18 (నగర నిజం): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బి.ఎన్ రెడ్డి నగర్, హయత్ నగర్, వనస్థలిపురం, మనసురాబాద్ డివిజన్ల తరఫున ఎల్బీనగర్ ఎం.ఎం.సి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్ మరియు హయత్ నగర్ తహశీల్దార్ కె. జానకి కి వినతి పత్రాన్ని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్లు మొద్దు లచ్చి రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమంలో చేనేత మోర్చా రాష్ట్ర కన్వీనర్ బొమ్మ రఘురాం నేతతో పాటు బీజేపీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గంగని శ్రీనివాస్, పోరెడ్డి కవితా రెడ్డి, క్రాంతి గౌడ్, మునగాల హరీష్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. వారు వెంటనే అమలు చేయాల్సిన డిమాండ్లను పేర్కొన్నారు: కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా తులం బంగారం ఇవ్వడం మహిళలకు నెలకు ?2500 ఆర్థిక సహాయం వృద్ధులు, వికలాంగులు, దివ్యాంగులు, వితంతువులకు కొత్త పెన్షన్లు యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బందారి భాస్కర్, కార్యదర్శి నూతి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, కొత్త రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





ఉగాది అంటే షడ్రుచుల వేడుక,
ఉగాది అంటే కష్టసుఖాల కలయిక.
ఉగాది అంటే పంచాంగ శ్రవణం,
ఉగాది అంటే తరాలు మారినా తరగని సంప్రదాయం.
ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను సమానంగా స్వీకరించాలనే తాత్వికతను బోధించే గొప్ప పండుగ మన ఉగాది.
కొత్త ఆశలు, కోటి ఆకాంక్షలతో ప్రారంభమైన శ్రీ పరాభవ నామ సంవత్సరంలో సకల విజయాలు కలగాలని కోరుకుంటూ...
ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు.
నేలపాటి రామారావు డైరెక్టర్, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ
ఎల్బీనగర్/నగర నిజం



# జిల్లాలో 5 మునిసిపల్ లోని ఆస్తి - నీటి -పన్ను బకాయిల వేగవంతంగా చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి

**మునిసిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో ఆదేశాలు జారీ చేసిన**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**
**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమా నాయక్**



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 18 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నీటి పన్ను బకాయిల వసూళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం నాడు జిల్లా కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తో కలిసి జిల్లాలోని 5 మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నీటి పన్ను వసూళ్లను ముమ్మరం చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన రోజు వారి లక్ష్యాలను అనుగుణంగా కలెక్షన్లను చేయాలని మున్సిపల్ అధికారులకు సిబ్బందికి సూచించారు. పన్ను బకాయి ఉన్న వారి జాబితాను వార్డుల వారీగా సిద్ధం చేయాలని, ఈ జాబితాను సంబంధిత వార్డు కౌన్సిలర్లకు కూడా అందజేయాలని ఆదేశించారు.పన్ను బకాయిలు ఉన్న వారి జాబితాలను తయారు చేసి వారికి డిజిటల్ పేమెంట్ చేయడం కోసం బార్ కోడ్ కలిగి ఉన్న నోటీసులను తయారుచేసి వారికి పోస్ట్ ద్వారా పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్ల ద్వారా కూడా ఇంటింటికి నోటీసులను చేరవేయాలని సూచించారు. నోటీసులను చేరవేసి పన్నులను రాబట్టడంలో కౌన్సిలర్ల సహకారాన్ని కూడా తీసుకోవాలని సూచించారు ఆస్తి పనులకు సంబంధించి అత్యధిక మొత్తంలో పెండింగ్ ఉన్న బకాయిదారుల జాబితాను టాప్ 1000 లిస్ట్ సిద్ధం చేసి వారికి నోటీసులు పంపడంతో పాటు, బల్క్ ఎస్ఎంఎస్ లు కూడా పంపాలని ఆదేశించారు. ఈ అత్యధిక బకాయిలు ఉన్న వారిని మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజు పర్యవేక్షణ చేసి బకాయిలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పన్నుల వసూళ్ల కోసం ప్రతి మూడు వార్డులకు ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పన్నుల వసూలు చేసి ఆదాయాన్ని రాబట్టాలన్నారు. తద్వారా ఆదాయాన్ని మున్సిపాలిటీ అభివృద్ధి కోసం వినియోగించడానికి అవకాశం ఉంటుందని సూచించారు. వనపర్తి మున్సిపాలిటీలో ఈ సంవత్సరం రూ.7 కోట్ల వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. పన్ను చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు డిజిటల్ మోడ్ ను ప్రోత్సహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.రివిజన్ మేళాల నిర్వహణ తప్పనిసరి అన్ని మున్సిపాలిటీలలో ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పన్ను చెల్లింపుల కోసం ప్రత్యేకంగా 'రివిజన్ మేళా' నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మ్యుటేషన్లు, కొత్త ఇంటి నంబర్ల జారీ వంటి పనులు వేగంగా కొనసాగించాలని ఆదేశించారు. పన్ను వసూళ్ల పై ప్రతిరోజు పర్యవేక్షణ కొనసాగించి ప్రతిరోజు నివేదిక అందించవలసిందిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఆదేశించారు. ఈ రాబోయే 13 రోజులు తప్పనిసరిగా ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకుండా శ్రమించాలని సూచించారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, ఐదు మున్సిపాలిటీల కమిషనర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పైలెట్ ను రాజకీయంగా దెబ్బతీయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్ర..!

**వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదు**
**షోకాజ్ నోటీసుకు సమాధానం ఇస్తాం**
**పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం**
**మీడియా సమావేశంలో తాండూరు బీఆర్ఎస్ నాయకులు**





నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చి 18 :: తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని రాజకీయంగా దెబ్బతీయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగంగానే కేసులలో ఇరికిస్తున్నారని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నేతలు అన్నారు.బుధవారం తాండూరులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ, నేతలు పట్లోళ్ల నర్సింలు, నరేందర్ గౌడ్, మండలాల అధ్యక్షులు, నేతలు మాట్లాడారు.

తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిపై ఈనెల 15న జరిగిన డ్రగ్స్ కేసులో కుట్రలు దాగి ఉన్నాయని అన్నారు. సంఘటన 15వ తేదిన జరిగితే 14వ తేదిన ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో అనుమానాలు ఉన్నాయన్నారు. డ్రగ్స్, తుపాకుల కాల్పులపై సెక్షన్లను మార్చి కేసులో ఇరికించారని ఆరోపించారు.తాండూరు నియోజకవర్గంలో పైలట్ రోహిత్ రెడ్డికి ఉన్న క్రేజ్ ను చూసి ఓర్వలేకనే రాజకీయంగా దెబ్బతీయడానికి కేసుల్లో ఇరికిస్తున్నారని అన్నారు. ఇందుకు బీఆర్ఎస్ పార్టీని కూడా జోడిస్తూ పార్టీని బద్నామ్ చేసేందుకు పన్నాగాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉందని, పోలీసులు వాళ్లే, కిట్లు వాళ్లవే అని కేసు నమోదుపై అనుమానాలను వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే గంజాయి కేసులు, అక్రమ కార్యకలాపాలపై కేసులు పెరిగాయని అన్నారు. రోహిత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని విమర్శించారు.రాజకీయంలో వ్యక్తిగత విమర్శలు తగదని, హుందాగా వ్యవహరించాలని సూచించారు.ఆరు గ్యారెంటీల పథకాలను అమలును పక్కదారి పట్టించేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రోహిత్ రెడ్డిని బయట తిరగనివ్వము అనే మాటలు నిజం కావడం అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మున్సిపల్‌లో మూడోసారి ప్రజా పాలన నిర్వహిస్తుండగా ఒక్కసారి అయినా నిధులు వచ్చాయా అని చెప్పాలని మున్సిపల్ చైర్ పర్సన్‌ను ప్రశ్నించారు. 9వ క్లాస్, 4వ క్లాస్ చదువుకున్న వాళ్లే ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. 2028లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు.కేసుల పరిణామాలలో రోహిత్ రెడ్డికి ఇచ్చిన షోకాజ్ నోటీసుకు బదులు ఇస్తామని, పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని అన్నారు.
మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి అండగా ఉంటామని అన్నారు. రోహిత్ రెడ్డిపై డ్రగ్స్ కేసులో రిటెస్టుకు డిమాండ్ చేశాయడం జరిగిందని అన్నారు. రోహిత్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శోభారాణి, పరిమళ, వరాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీం, కోట్‌పల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఉప్పరి మహేందర్, మండలాల అధ్యక్షులు నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు అనిల్, సురేష్ నాయక్, జావిద్, నాయకులు సంతోష్ గౌడ్, రుద్రపాటిల్, చంటి యాదవ్, వివిధ మండలాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో వెల్జాల్ లో విజయవంతమైన ఉచిత వైద్య సేవలు



రంగారెడ్డి జిల్లా నగర నిజం మార్చి 18:(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో బుధవారం నాడు కామినేని హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరన్ని కామినేని హాస్పిటల్ డాక్టర్స్, డాక్టర్ చందన, లింగా స్వామి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సందీప్ తో కలిసి ప్రారంభించిన స్థానిక సర్పంచ్ శ్రీ. వానరాశి రాములమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ సీ.ఎల్. శ్రీనివాస్ యాదవ్ ఉచిత ఆరోగ్య శిబిరంలో 130 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి కంటి పరీక్షలు, కీళ్ల నొప్పులు, సర్ది, జ్వరం, దగ్గు లాంటి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి వైద్య సిబ్బంది సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, మాజీ జెడ్పి కోఆప్షన్ ముజీబుర్ రహమాన్ మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాసమూర్తి, ఎం అంబాజీ, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు అజీజ్, వార్డు సభ్యులు వి.శేఖర్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, నాయకులు పి అశోక్ బాబు, వానరాశి వెంకటేష్, ఏ వెంకట్ రెడ్డి, ఎం బాలకిష్టయ్య, వద్దే రాజు, సి లింగం యాదవ్, పులిజాల విష్ణు, పిరికేటి దశరథం, టీ రాఘవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌కు 'నో'... హయత్‌నగర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం




హయత్‌నగర్, మార్చి 18 (నగర నిజం): హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల రసాయనశాస్త్ర విభాగం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రంగారెడ్డి జిల్లా ప్రాంతీయ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో "సింగిల్-యూజ్ ప్లాస్టిక్: వద్దు అని చెప్పాల్సిన అవసరం" అనే అంశంపై ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. పి. సురేష్ బాబు మాట్లాడుతూ, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వల్ల సముద్ర జీవరాశి, నేల ఆరోగ్యం మరియు మానవ శ్రేయస్సుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యవసరమని ఆయన సూచించారు. ముఖ్య అతిథులుగా హాజరైన పర్యావరణ ఇంజనీర్ ఎం. వెంకట్ నర్సు, సహాయ పర్యావరణ శాస్త్రవేత్త డా. ఆర్. మహేష్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై విలువైన సూచనలు అందించారు. గ్లోబల్ రీసైక్లింగ్ డే సందర్భంగా పర్యావరణహిత పద్ధతులను అవలంబించాలని ఐక్యూఏసీ కోఆర్డినేటర్ మధు ధర్మపురి, డా. డి. బాల నరసింహ, డా. వి. శేఖర్, డా. వి. గీతా నాయక్, డా. దుర్గా ప్రసాద్ విద్యార్థులను కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# -రంజాన్ వేడుకలు మత సామరస్యానికి ప్రతీక - రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

**మహేశ్వరం లోని ఎన్టీఆర్ నగర్ డివిజన్ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న నరేందర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి హర్షలత**



రాజేంద్రనగర్, మార్చి 18(నగరనిజం ప్రతినిధి):తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న రంజాన్ వేడుకలు మతసామరస్యానికి ప్రతీక వంటివని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలంతా సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో బుధవారం నాడు నిర్వహించిన ఇఫ్తార్ వేడుకకు నరేందర్ తో పాటు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హర్షలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన నరేందర్.... ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో హిందువులు ముస్లింలు అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి జీవించడం సంతోషాన్నిస్తుందని చెప్పారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ముస్లిం మైనార్టీలతో పాటు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని నరేందర్ వివరించారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ తో పాటు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హర్షలత ను మైనార్టీ నేతలు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు.



# స్నేహాపురి కాలనీ వాసులకు ' ఉగాది ' శుభాకాంక్షలు

**కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకోవాలి**
**ఈ ఏడాది నిండూ ఆశలతో పులకించాలి**
**పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లు కళకళలాడాలి**
**స్నేహాపురి కాలనీ ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి**



ఇబ్రహీంపట్నం, మార్చి 18 ( నగరనిజం ) : తెలుగు నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ ఉగాది పర్వదినం సందర్భంగా స్నేహాపురి కాలనీ ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి బుధవారం స్నేహాపురి కాలనీ వాసులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రాంరెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఉగాది పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, తీపి, చేదు, వగరు, పులుపు కలగలిపిన షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడని, సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట,సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తోందన్నారు. ఈ పర్వదినాన పంచాంగ శ్రావణం జరుపుకోవడంతో పాటు రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉంటాయో తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈ తెలుగు నూతన సంవత్సరాదిలో కొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, ఆకాంక్షించారు. ఈ తెలుగు సంవత్సరంలో రైతులకు, మహిళలకు, అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కార్మికులకు, యువతకు మంచి జరగాలని, అన్ని రంగాల్లో విజయం చేకూరాలని భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నామన్నారు. తెలుగు సంవత్సరం ప్రధానంగా రైతులకు బాగా వర్షాలు పడి, పంట దిగుబడి బాగా రావాలని వ్యవసాయ రంగంలో లాభాలు రావాలని, రైతులకు లాభం చేకూరాలని కోరుకుంటున్నామన్నారు. ఉగాది వేడుకలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకోవాలన్నారు. కొత్త ఆశలతో ముందుకెళ్లాలన్నారు. ఈ సంవత్సరం ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మేలు చేకూరాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని కోరారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాక్షించారు. ఈ ఏడాది ముఖ్యంగా ప్రజలకు, రైతులకు మంచి జరగాలని గంగిడి రాంరెడ్డి ఆకాంక్షించారు.

# హయత్ నగర్ డివిజన్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు



హయత్ నగర్, 18 మార్చి (నగర నిజం) : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. డివిజన్‌లోని కాలనీలకు అవసరమైన 8 ట్రాన్స్ఫార్మర్లు, 8 కాలనీలకు త్రీఫేజ్ లైన్లు, 60 విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సంబంధించిన అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్ బీ నగర్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ఆదేశాల మేరకు, డివిజన్ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ సరూర్ నగర్ డివిజన్ ఇంజనీర్ మహమ్మద్ ఫరాహత్ అలీని కలిసి సమస్యలను వివరించారు.కాలనీల్లో విద్యుత్ సరఫరా లోపం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేస్తూ, తక్షణమే నిధులు మంజూరు చేసి అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యపై స్పందించిన ఇంజనీర్ సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.ఈ చర్యలతో హయత్ నగర్ డివిజన్‌లోని కాలనీలకు త్వరలోనే విద్యుత్ సమస్యలు పరిష్కారం కానున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వెల్జాల్ లో విజయవంతమైన ఉచిత ఆరోగ్యం శిబిరం






షాద్ నగర్,18 మార్చి (నగర నిజం) :రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో కామినేని హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరన్ని కామినేని హాస్పిటల్ డాక్టర్స్, డాక్టర్ చందన,లింగా స్వామి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సందీప్ తో కలిసి ప్రారంభించిన స్థానిక సర్పంచ్ వానరాశి రాములమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ సీ.ఎల్. శ్రీనివాస్ యాదవ్ ఉచిత ఆరోగ్య శిబిరంలో 130 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి,కంటి పరీక్షలు, కీళ్ల నొప్పులు, సర్ది, జ్వరం, దగ్గు,లాంటి పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులు ఇవ్వడం జరిగింది.అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి వైద్య సిబ్బంది సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, మాజీ జెడ్పి కోఆప్షన్ ముజీబుర్ రహమాన్ మాజీ ఎంపీటీసీలు జి.శ్రీనివాసమూర్తి, ఎం అంబాజీ, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు అజీజ్, వార్డు సభ్యులు వి.శేఖర్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, నాయకులు పి అశోక్ బాబు, వానరాశి వెంకటేష్, ఏ వెంకట్ రెడ్డి, ఎం బాలకిష్టయ్య, వద్దే రాజు, సి లింగం యాదవ్, పులిజాల విష్ణు, పిరికేటి దశరథం, టీ రాఘవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

# భజన మండలికి సంగీత వాయిద్యాలు అందజేసిన దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి.





రంగారెడ్డి,18 మార్చి (నగర నిజం) :తలకొండపల్లి మండలకేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ భజన మండలి కోరిక మేరకు తలకొండపల్లి వాస్తవ్యులు దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి,సంగీత వాయిద్యాలు అందివ్వడం జరిగింది.అనంతరం ధాత వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,,,ఆధ్యాత్మికంగ భక్తులు, ప్రజలు ప్రతి నిత్యం భగవంతుని నామ స్మరణ చేయాలని, భక్తితో ముక్తి కలుగుతుంది అని సూచించారు.భగవంతుని చేరాలంటే భజన వారధిగా పని చేస్తుంది అని, భజనతో మనస్సు ప్రశాంతత,ఆరోగ్యం కలుగుతుంది అని తెలిపారు.భజన మండలి తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీటీసీ లు పద్మ వెంకటమ్మ, పెరుమాళ్ళ హేమ రాజు,మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్,నూకం వెంకయ్య ముదిరాజ్, రొయ్యల యాదయ్య ముదిరాజ్, కటికల శేఖర్ యాదవ్, పద్మ యాదమ్మ ముదిరాజ్, శానమోని సాయిలు ముదిరాజ్,పద్మ విజయ్ కుమార్, నాయిని కుమార్ గౌడ్, తుమ్మ నరసింహ,తుమ్మ శ్రీను, కటికల శ్రీశైలం యాదవ్, శేఖర్ గౌడ్, ఈసరి శేఖర్ ముదిరాజ్, పుట్ట నాగరాజు ముదిరాజ్, మనోహర్ రెడ్డి,పద్మ రాము ముదిరాజ్,పాల్గొన్నారు...

# గురుకుల విద్యార్థులకు కళ్ళద్దాలు పంపిణీ చేసిన జిల్లా డీఎంహెచ్ఓ.డా.కె.లలితాదేవి

**చేవెళ్లలో విద్యార్థులకు కళ్లజోడులు పంపిణీ**



రంగారెడ్డి, 18 మార్చి (నగర నిజం) :రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ బాలికల కళాశాల ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కళ్ల పరీక్షలు నిర్వహించి కళ్లజోడులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి డీఎంహెచ్ఓ రంగారెడ్డి జిల్లా శ్రీమతి.డా.కె.లలితాదేవి,డీఐఓ,పీఓ ఆర్‌బీఎస్‌కే రంగారెడ్డి జిల్లా శ్రీమతి షీబా హయాత్,టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి. మాలతి,డా. ఆర్. శ్రీనివాస్(డిప్యూటీ డీఎంహెచ్ఓ చేవెళ్ల డివిజన్), శ్రీమతి డా. అన్నపూర్ణ (మెడికల్ ఆఫీసర్, పిహెచ్‌సి మొయినాబాద్),డా. నెక్టార్ మనోహన్(ఎంఓ, ఆర్‌బీఎస్‌కే),డా.సాయిబాబా,డా. థబాసం,వెంకట్ రెడ్డి (సీహెచ్ఓ) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా సుమారు 600 మంది విద్యార్థులకు కళ్ల పరీక్షలు నిర్వహించగా,అందులో 42 మంది విద్యార్థులకు కళ్ల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారికి కళ్లజోడులు పంపిణీ చేశారు. అధికారులు స్వయంగా విద్యార్థులకు కళ్లజోడులు అందజేశారు.కళ్లజోడులు అందుకున్న విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. మాలతి కళ్ల సమస్యలు ఉన్న విద్యార్థులకు సహాయం అందించినందుకు వైద్య సిబ్బందికి,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది అతిథులను ఘనంగా స్వాగతించారు...

ఫార్మాసిటీ భూపాధితులకు న్యాయం చేయాలి.

నగరనిజం
19 గురువారం,మార్చి,2026

# లంబాడీల భూములు తీసుకుని మీ వర్గాలకు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం మా భూములు కట్టబెడతారా?

**లంబాడి హక్కుల రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్,ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్.**





షాద్ నగర్,రంగారెడ్డి, 18 మార్చి (నగర నిజం) :ఫార్మసిటీ పేరు మీద వేల ఎకరాల భూములను సేకరించి,లంబాడీల భూములను గుంజుకొని దార దత్తం చేస్తారా అంటూ ప్రశ్నించారు లంబాడి హక్కుల రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ రాంబల్ నాయక్,ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి..మంగలిగడ్డ తండా మరలకుంట వాయలికుంట తండా కుర్మిది తండా పోతు బండ తండ దాదాపుగా 18 తండాలకు సంబంధించిన గిరిజన రైతులకు సంబంధించిన గ్రీన్ ఫీల్డ్ రోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజనలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం మరియు నిరాహార దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవ రాంబల్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ రాష్ట్ర గిరిజన నాయకులు కిషన్ నాయక్ గ్రామ ప్రజలు గిరిజన మహిళలు గిరిజన నాయకులు పాల్గొన్నారు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ,,గతంలో ఫార్మసిటీ పేరు మీద 14 వేల ఎకరాల భూములను సేకరించిందని ఫార్మాసిటీని రద్దు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీ పేరు మీద అభివృద్ధి కార్యక్రమాలను చేయడం కోసం మా లంబాడీల భూములను గుంజుకొని వారి వర్గాల కోసం దార దత్తం చేస్తున్నారని ప్రభుత్వానికి అవసరమా అని మా లంబాడీల ఉన్న కొద్దిపాటి పట్టా భూములను తీసుకొని ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టి ఆ భూములను పంచుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు.చుట్టుపక్కల గ్రామాలలో వారి కులాలకు సంబంధించిన భూములను ప్రోహిబిటెడ్ లిస్టుల నుండి తీసివేసి అక్కడ తండాలకు సంబంధించిన లంబాడీల భూములను ఎస్సీల భూములను బీసీల భూములను తీసుకొని వారి వర్గాలకు సంబంధించిన భూములను తీసివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఉన్నాము ప్రభుత్వంలో వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి రాష్ట్రంలో లంబాడి భూముల పైన పడి వారి భూములను గుంజుకొని వారి వర్గాలను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కేటాయిస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో మంత్రులుగా ఉన్న కొంతమంది తమ అనుచరుల పేర్ల మీద వందల ఎకరాలు భూములను సంపాదిస్తుంటే మా గిరిజనుల భూములను ఎకరా రెండెకరాలు ఉన్న పట్టా భూములను మా భూములను కాజయాలని ప్రయత్నం చేస్తూ ఉన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే గ్రీన్ ఫీల్డ్ రోడ్డు 330 ఫీట్ల సంబంధించిన రోడ్డును తక్షణమే రద్దు చేయాలని ఈ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఆనుకొని ఉన్న మా లంబాడీల పట్టా భూములను ప్రొహిబిటెడ్ లిస్టు నుండి తీసివేసి ఎవరి పేరు అయితే పట్టాలు ఉన్నాయో వారికి వారి పేరు మళ్లీ చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తూ ఉన్నది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి లంబాడీల ఓట్లు అవసరం వచ్చాయా తప్ప ఈరోజు మా బ్రతుకులు కాపాడుతారని కాంగ్రెస్ పార్టీని గెలిపించిన మా లంబాడి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు విగ్రహాల పేరు మీద మమ్మలను ఏదో నమ్మించి మోసం చేయడం తప్ప మరొకటి కాదు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పనికిమాలిన చర్యలు మానుకోవాలని రాష్ట్రంలో లంబాడీలపై జరుగుతున్న అన్యాయం వారి భూములను ఏదైతే కబ్జాలకు గురి చేస్తూ ఉన్నారు అదేవిధంగా రాబోయే రోజుల్లో ఇలాంటి పరిస్థితులు రాకుండా చూస్తామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ఫీల్డ్ రోడ్డును రద్దుచేసి మా లంబాడీల 350 ఎకరాల భూమిని ప్రోబిటేడ్ లిస్టు నుండి తీసివేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నదన్నారు.ఈ కార్యక్రమం నిరాహార దీక్షలో తండా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈరోజు నుండి ఈ పోరాటం ఈ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు రద్దు అయ్యే వరకు పోరాటం చేస్తామని మా పట్టా భూములు మాకు ఇచ్చేవరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని రాంబల్ నాయక్ జర్పుల దశరథ్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు...

# ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు.

**ప్రకృతి వ్యవసాయ రైతులకు కిట్లను రైతులకు పంపిణీ**
**125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయం పై ప్రోత్సాహం..**






షాద్ నగర్,రంగారెడ్డి, 18 మార్చి (నగర నిజం) :ఫరూక్‌నగర్ మండలంలోని బూర్గుల రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని ఫరూక్ నగర్ మండలం వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ లో భాగంగా నిర్వహించబడింది.మండల వ్యవసాయ అధికారి నిషాంత్ కుమార్ రైతులకు కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఆయన మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని,నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు పర్యావరణాన్ని రక్షించవచ్చని తెలిపారు.ఈ కిట్లలో జీవామృతం,ఘన జీవామృతం,బీజామృతం తయారీకి అవసరమైన పదార్థాలు,సూచనలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.రైతులు ఈ కిట్లను సమర్ధవంతంగా వినియోగించి ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు.అదనంగా,రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ,సాంకేతిక సూచనలు మరియు ప్రభుత్వ సహాయంపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాంబాబు,తేజ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు...




# విరిగిన విద్యుత్ స్తంభం..పొంచి ఉన్న ప్రమాదం.

**మరమ్మత్తులు చేయాలంటున్న వాహనదారులు,ప్రజలు.**





షాద్ నగర్,రంగారెడ్డి, 18 మార్చి (నగర నిజం) ::ప్రమాదకరంగా ఉన్నటు వంటి విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించకపోతే అటు వాహనదారులకు,ఇటు ప్రజలకు భారీ ప్రమాదం జరిగే అవకాశాలు లేకపోలేదు.వివరాల్లోకి వెళ్తే...ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గ్రామం నుంచి షాద్ నగర్ వైపు వెళ్లే దారిలో మూలమలువు వద్ద విద్యుత్ స్తంభం విరిగి,ప్రమాదకరంగా తయారయ్యింది.ప్రతి నిత్యం ఈ రోడ్డు పై వేల సంఖ్యలో భారీ వాహనాలు,బైకులు వెళ్తుంటాయి.అందులోను రోడ్డు ప్రధాన రహదారి కావడం మరో విశేషం..రాబోయేది వర్షాకాలం కాబట్టి ఇప్పుడే విరిగిన స్తంభం తొలగిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు,ఎవరికి ఎలాంటి హాని జరగదని వాహనదారులు అంటూన్నారు.వెంటనే సరిచేయక పోతే భారీ ప్రమాదం జరిగే అవకాశముందని వాహనదారులు,స్థానిక ప్రజలు చెబుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి వీలైనంత త్వరలో విరిగిన విద్యుత్ స్తంభం స్తానంలో కొత్త స్తంభం వేయాలని కోరుకుంటున్నారు.సో అధికారులు ఇక స్పందించడమే తరువాయి.

# విజయవాడలో మార్చి 28,29 తేదీల్లో ఐజేయూ 11 వ ప్లీనరీ

హైదరాబాద్/ చండీఘర్, మార్చి 18:ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ 11 వ ప్లీనరీ ( మహాసభలు) మార్చి 28, 29 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ ( అమరావతి) లో జరగనున్నట్లు ఐజేయూ అధ్యక్షులు కే.శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్మూ , జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ ఒక ప్రకటనలో వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్లీనరీ సమావేశాలను ప్రారంభిస్తారని, పలువురు కేంద్రమంత్రులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు అతిథు లుగా హాజరై సందేశాలు ఇస్తారని వారు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఐజేయూ రెండవ ప్లీనరీ సమావేశాలు 1992 లో విజయవాడలో జరిగాయనీ, తిరిగి 34 ఏళ్ల తర్వాత 11 వ ప్లీనరీ కి ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆతిథ్యం ఇస్తోందని ఆ ప్రకటనలో వివరించారు. ఈ సమావేశాలకు దేశంలోని 25 రాష్ట్రాల నుండి ఎన్నికైన ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల ఐజేయూ అనుబంధ యూనియన్ల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు , హాజరౌతారని తెలిపారు.ఈ సమావేశాల్లో దేశంలో నేడు మీడియా రంగంలో నెలకొన్న స్థితిగతులు , వృత్తిపరమైన సమస్యలు, ఇటీవల మీడియా స్వేచ్ఛకు ఎదురవుతున్న ప్రమాదాలు, సంస్థాగత విషయాలు, వంటింశాలపై చర్చలు జరుగుతాయని వారు ఆ ప్రకటనలో వివరించారు. మీడియా సంబంధిత అంశాలపై పది తీర్మానాలను ఆమోదించడంతోపాటు, వర్కింగ్ జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమ చర్యల సాధన కోసం చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణను సమావేశాలు ఖరారు చేస్తాయని ఆ ప్రకటనలో తెలిపారు. రానున్న రెండేళ్ల పదవీ కాలానికి నూతన జాతీయ కార్యవర్గ ఎన్నికలు కూడా ప్లీనరీలో జరుగుతాయని ఆ ప్రకటనలో తెలిపారు.విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చీఫ్ పాట్రన్ గా సి.రాఘవాచారి మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అధ్యక్షునిగా, ఎ.పి.యు.డబ్ల్యూ.జే. అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా ఏర్పాటైన ఆహ్వానసంఘం ప్లీనరీని విజయవంతం చేయడానికి చురుగ్గా కృషి చేస్తున్నదని యూనియన్ నాయకులు ఆ ప్రకటనలో వివరించారు.

# మెట్రో ఎక్స్‌ప్రెస్ ఛార్జీలతో డీలక్స్ బస్సు ప్రయాణం



హయత్ నగర్, 18 మార్చి (నగర నిజం) :ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ కొత్త అవకాశాన్ని కల్పించింది. మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల ఛార్జీలతోనే మెట్రో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యాన్ని అందిస్తున్నట్లు డిపో మేనేజర్ విజయ్ తెలిపారు.ఈ వేసవి కాలంలో ప్రయాణికులు తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అనుభవించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవచ్చని సూచించారు.హయత్ నగర్ బస్టాండ్ నుండి 290యూ రూట్‌లో సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టాండ్ వరకు ప్రతి 15 నిమిషాలకు ఒక మెట్రో డీలక్స్ బస్సు నడుస్తుందని తెలిపారు. అదేవిధంగా హయత్ నగర్ నుండి మెహిదీపట్నం మీదుగా పటాన్ చెరువు వరకు ప్రతి 20 నిమిషాలకు ఒక మెట్రో డీలక్స్ బస్సు అందుబాటులో ఉంటుందని చెప్పారు.ప్రయాణికులు ఈ ప్రత్యేక సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు.

# ఇంటింటికి రాములోరి తలంబ్రాలు ఆర్టీసీ కార్గో ద్వారా బుకింగ్ అవకాశం



హయత్ నగర్, 18 మార్చి (నగర నిజం) : భద్రాచలం లో జరిగే శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఉపయోగించే రాములోరి తలంబ్రాలను భక్తులకు ఇంటింటికీ అందించే ప్రత్యేక సౌకర్యాన్ని ఆర్టీసీ కార్గో ద్వారా కల్పించారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జరిగే శ్రీరాముల కల్యాణ మహోత్సవంలో వినియోగించే తలంబ్రాలకు విశేష ప్రాముఖ్యత ఉంది. ఈ తలంబ్రాలను శు భకార్యాలలో అక్షింతలుగా ఉపయోగిస్తే శ్రీరాముల ఆశీస్సులు లభిస్తాయని భక్తుల విశ్వాసం.ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్గో సేవల ద్వారా తలంబ్రాలను బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. రూ.1501 చెల్లించి బుకింగ్ చేసుకుంటే భక్తుల ఇంటికే తలంబ్రాలను అందజేస్తారు. తలంబ్రాలలో అక్షింతలతో పాటు రెండు ముత్యాలు కూడా ఉంటాయి.భద్రాచలం వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం ఈ సేవలను ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. బుకింగ్ చేసుకున్న భక్తులకు కార్గో సిబ్బంది స్వయంగా ఇంటికి తలంబ్రాలను అందజేస్తారు.ఈ సేవలను భక్తులు వినియోగించుకోవాలని డిప్యూటీ ఆర్ ఎం శంకర్ నాయక్, హయత్ నగర్ 1, 2 డిపో మేనేజర్ విజయ శ్రీనివాస్ తెలిపారు.బుకింగ్ కోసం సంప్రదించవలసిన నంబర్లు :అమరేందర్ రాజు –9390774100నరేష్ – 9154537944.